

# అందని ద్రాక్షపళ్ళు

జటావల్లభుల ప్రభాకర్

అనగనగా ఒక నక్కకి ద్రాక్షపళ్ళు తినా లని విపరీతమైన కోరిక పుట్టింది. ద్రాక్ష తోట విరగకాసి వుంది కానీ తీగల్లో ఏ ఒక్కటి అందుబాటులో లేదు. ఎగిరి.... ఎగిరి అందుకోవాలనివిపరీతమైనప్రయత్నం చేపింది. ఊహూ....!! వృధా ప్రయాస అయింది- ప్రయాస ముదిరి ప్రాసకోసం ఆయాసమైంది-

ఇంతలో తోటమాలి వచ్చేస్తున్నాడు- నక్కకి కూడా అలుపు వచ్చింది- తోక ముడిచి బైటకి పరిగెడుతూ.... 'ఛీ వెధవ ద్రాక్షలు పుల్లగా ఉంటాయి- హాయిగా పిల్లల్ని ఎక్కడ న్నా చిక్కించుకుని మెక్కుదాం' అనుకుంది—

* * *

నా ముద్దులభార్య మూణ్నెల్లుగా రిఫ్రిజి రేటర్ కొనమని వేధిస్తోంది- దానికి పునాదులు రెండు— మొదటిది ఆర్నెల్ల క్రితం నేను, ఇల్లు మరీ బోసిగా వుందని అప్పుచేసి రెండు సోఫా సెట్లు, గాడ్రేజ్ అల్మారా, చిన్న ఎయిర్ కూలరూ కొనే సాను- దాంతో తను ఇరుగుపొరుగమ్మ లక్కల వద్ద ఓచిన్నసైజు జమీందారిణిగా వ్యవహరించేయడం నేను గమనించక పోలేదు- నిజానికి అప్పట్నుంచి మేం పాలు, కూరగాయలు పొదుపుగా వాడు తున్నాం.

ఈ పొదుపు సూర్యుని ముందు దివిటీలా వుంది.

రెండో కారణం.... పాపం ఆ ఇరు గక్కలూ పొరుగమ్మలూ సానుభూతి చూపించేస్తున్నార్ట....'ఇంత పెద్ద ఆఫీసరు మీ వారు.... ఫ్రిజ్ ఇంకా కొనలేదామ్మా' అని- పైగా నేను ఆఫీసులో చేసిన సోఫా సెట్ల అప్పు తీర్చడానికి 'సొసైటీ లోన్'కి అప్లయ్ చేసిన సంగతి నా శ్రీమతికి తెలుసాయె.

ఆ రోజు నా లోన్ డబ్బు సుమారు నాలుగు వేలు వస్తుందని తెల్సుకున్న నా అర్ధాంగి పంచభక్ష్యపరమాన్నాలూ వండి కొసర కొసరి కూరించి.... 'చల్లగా' ఫ్రిజ్ సంగజ్జెప్పింది.


"సాయంత్రానికల్లా ఫ్రిజ్‌తో రావాలి సుమా— ఈ మూల పెడదామా హాల్లో పెడ దామా- పక్కింటి పిన్నిగారికి రేపు ఐస్ క్రీం యిస్తానని మాటిచ్చాను— మీ ఫ్రెండ్ రాజుగారి భార్య కుళ్ళి చస్తోంది (పాపం) మనం ఫ్రిజ్ కొనుక్కుంటున్నామని. ఆవిడ కూడా మనం రేపు ఐస్‌క్రీం పంపిస్తే కుతకుతలాడిపోతుంది— ఇంతే సంగతులు" వగైరాలు చాలా చెప్పింది.

నా బాధ నాది. నేను లోన్‌కి అప్లై చేసిన విషయం నాకు, నాకు అడగ్గానే చేబదులుగా ఇచ్చిన మిత్రులకి తెల్సి నన్ను నమ్మి నాకు డబ్బిచ్చారు వాళ్ళు.... మరో నలుగురు కొలీగ్స్‌కి నాకిప్పుడు లోన్ రావటం చాలా లక్కు — మాలో ఏ ఒక్కరికి ఇలాంటి అనూహ్య ధనప్రాప్తి జరిగినా ఒక్కటే- అందరి ఖర్చులూ సరదాలూ తీరతాయి— మా సర్కిల్ గొప్పదనం అది— మరివ్వాళ ఆ మిత్ర బృందాన్ని ఎలా మభ్యపెట్టాలి భగవంతుడా.... అనుకుంటూ ఇంటి నుంచి బైటికి కదిలాను- మౌనంగా—

దార్లో నాలో స్వార్థం చాలా వేగంగా పని చేసింది. ఆఫీసు కెళ్ళగానే సొసైటీ క్యాషి యర్ దగ్గరకెళ్ళి డబ్బు ఎవరూ చూడకుండా ఇమ్మని చెప్తే సరిపోతుంది. అట్నించి అటే ఫ్రిజ్ కొనుక్కొని యిల్లు చేరితే సరి రేపు వాళ్ళు అడిగితే వచ్చే నెల నుంచి ఇస్తానని చెప్పవచ్చు- భార్య ముచ్చట కన్నా ఫ్రెండ్స్ ఎక్కువేంటి! ఫ్రిజ్జుంటే.... చల్లటి నీళ్ళు తాగచ్చు- కూరగాయలూ వగైరా చవగ్గా వచ్చి నప్పుడు కొని నిలవ చేసుకోవచ్చు- నా ప్రియమైన డబుల్‌గోల్డు (బీరు) యిలు కూల్ చేసుకుని చల్లగా వెన్నెట్లో కూచుని త్రాగచ్చు.... హుషారుగా ఆఫీసులోకి వెళ్ళాను. సొసైటీ క్యాషియర్ దగ్గర కెళ్ళాను- సంతకం పెట్టగానే—

"రండి.... రండి.... మీ పేమెంట్ ఈరోజే. పన్నెండు గంటలకల్లా తీసు కోండి...." అన్నాడు నవ్వుతూ- నోటి చివరిదాకా వచ్చింది.... డబ్బు ఎవరూ లేనప్పుడు ఇవ్వమందామని- కానీ.... 'మీన్'గా వుంటుందేమోనని థాంక్స్ అనేసి వచ్చేశాను-

పెద్దముల్లు చిన్నముల్లుతో ఐక్యమయే సమయానికి సొసైటీకివెళ్ళి రు 3600తీసుకుని వెనక్కి తిరగ్గానే దేశపాండే నవ్వుతూ నిల్చున్నాడు. 'బ్రతికాం బ్రదర్! విశ్వ నాథం, నాగేశ్వర్రావు నేనూ నువ్వూ కల్సి కట్టుగా బ్రతికాం. నేననుకుంటునే వున్నా ఎలాగో అలా మన్లో ఎవరికో ఒకరికి లక్ష్మీ కటాక్షం జరిగి అవసరానికి ఒదుగుతుం దని...వింటున్నానో లేదో ఆలోచించకుండా




చెప్పకు పోతున్నాడు దేశ్-

నా పరిస్థితి మింగా— కక్కా— లేకుండా వుంది- వాళ్ళ డబ్బు దగ్గర పెట్టుకుని ఫ్రిజ్ మాట ఎలా ఎత్తడం— వాళ్ళేమీ వడ్డీకి నోటుకీ— ఇవ్వలేదే- స్నేహ ధర్మంగా సాయం చేశారు.

దేశపాండేకి 7 వందలూ. విశ్వనాధానికి వెయ్యి రూపాయలూ, నాగేశ్వరరావుకి 3 వందలూ ఇచ్చేశాక నా దగ్గర పదహారు వందలు మిగిలాయ్.

అంచవర్లో కృష్ణకాంత్, జయంతి శర్మ కలాన్రు- ఎవడి దగ్గరో వడ్డీకి తీసుకున్నా రెడెన్నెల్ల క్రితం— ఆ జిడ్డును వదిలించు కోవాలని వినతిపత్రం చదివాడు. కథ లొద్దని చివాట్లేసి కృష్ణకాంత్‌కి 'ముందా.... అప్పు తీర్చే సెయ్' అని వాడి జేబులో 3 వందలు కుక్కాను- నా బలవంతం అన్నట్లేనా కనపడాలని— జయంతిగాడికో 200. పాపం వాడు నిజంగా పూర్ ఫెలో. చెల్లిపుడో తల్లి జబ్బోవాడికి సీక్వెన్స్ సీరియల్ గనక వాడి ఫీలింగ్ చాలు మా కర్తమైపోతుంది.

మెహర్బానియో- మైత్రీబంధ మోవాళ్ళలా వెళ్ళగానే కిక్కు దిగి మనసు యింటి దగ్గరకెళ్ళింది .. అరె! 'శకుంతల' ఫ్రిజ్' గుర్తొచ్చింది— అయినా ఫ్రిజ్ కొనడం వల్ల బోల్డన్ని అనర్థాలున్నై-ఫ్రిజ్ ఉంది కదాని ఐసుగీసూ అంటూ కరెంట్ ఖర్చు పెంచుకుంటూ కొన్ని పాపానికి కట్టు కుంటూ వుండాలి— ఏవూరుకైనా ట్రాన్స్‌ఫర్ అయితే ఎంత ఖర్చు. ప్రయాసాన్ని మోసుకు తీసుకు పోవటానికి- అన్నిటికంటే ఆర్నెల్లకోసారి సరదాగా తాగే "బీరు" ఫ్రిజ్ వుంది కదాని అత్యవసరమై నిత్యావసరమై ఆనక వ్యసనమై కూచుంటుంది— శకుంతలకి ఈ ఆఖరి సంగతి తలకెక్కేలా చెప్పాలి అని గట్టిగా నిశ్చయించుకుని ఇంటికి బైల్దేరేను ఓ గంట




ముందే పర్మిషన్ తీసుకుని.

ఇంటికెళ్తూ వెళ్తూ మోండా మార్కెట్లో కొని వేసవి నెదుర్కోడానికి పురాతన కాలంనుంచి- అనాదిగా వస్తున్నమట్టిఫ్రిజ్ (ఓ మంచి కుండ) కొనేసాను. ఫ్రిజ్ కన్నా కుండ వెయ్యిరెట్లు చవక.

* * *

నక్క పీతని కొరుక్కుంటూ.... తింటూ ద్రాక్షల పులుపుతనాన్ని.... తిట్టుకుంటూ అవి అందనందుకు సంతోషపడుతూ....

●

